TEL : T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను, తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..

మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9440555990

సంపుటి : 01 సంచిక : 278 | గురువారం జూన్ 12 2025 | పబ్లిషర్ హైదరాబాద్ | పేజీలు 5 | వెల-5


## ప్రధానితో భేటీ కావాలంటే ఆర్టీపీసీఆర్ టెస్టు తప్పనిసరి!



2లో..

- దేశంలో కరోనా కేసులు 7వేలు దాటడంతో ప్రధాని నరేంద్రమోదీని కలిసే మంత్రులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయించుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి.

## జమ్మూకశ్మీర్‌లో చేపట్టే ప్రాజెక్టుల్లో నిల్వ సామర్థ్యం పెంపు..!



2లో..

- కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌కు షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. జమ్మూకశ్మీర్‌లో నూతనంగా చేపట్టనున్న ప్రాజెక్టుల్లో ప్రస్తుతం ఉన్న అంచనాల కంటే నీటి నిల్వ సామర్థ్యం పెంచవచ్చని కేంద్రం పేర్కొంది.

# నా వద్ద ఉన్న శాఖలనే కొత్త మంత్రులకు ఇస్తా

తెలంగాణలో కొత్త మంత్రులకు శాఖల కేటాయింపులపై క్లారిటీ ఇచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. తన వద్ద ఉన్న శాఖలనే కొత్త మంత్రులకు ఇస్తానని చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్.. మీడియాతో చిట్ చాట్ లో భాగంగా మంత్రుల శాఖలపై క్లారిటీ ఇచ్చారు.



- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద హోం, మున్సిపల్, విద్య, క్రీడలతో సహా ॥ శాఖలు ఉన్నాయని, కొత్త మంత్రులకు ఈ శాఖల నుంచే కేటాయిస్తారని తెలిపారు.
- దీంతో పాత మంత్రుల శాఖల్లో మార్పు ఉండదని స్పష్టమైంది.
- హైదరాబాద్‌కు రాగానే పోర్ట్‌ఫోలియోలు కేటాయిస్తామని పేర్కొన్నారు.
- మంత్రివర్గ విస్తరణ, కొత్త శాఖల కేటాయింపు కోసం ఢిల్లీ వెళ్లారన్న ఊహాగానాలను సీఎం కొట్టిపారేశారు.
- కర్ణాటక, తెలంగాణలో కుల గణన విజయంపై చర్చించేందుకే ఢిల్లీ వచ్చానని చెప్పారు.
- ఇటీవలే తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ జరిగిందని, కొత్తగా వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరికి మంత్రి పదవులు కేటాయించారని తెలిపారు.
- వారికి ఏ శాఖలు కేటాయిస్తారనే దానిపై సీఎం స్పష్టత ఇచ్చారు.

2లో..

## కాళేశ్వరం డాక్యుమెంట్లన్నీ బయటపెడతా: సీఎం రేవంత్‌రెడ్డి

తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

2లో..

# కాళేశ్వరం కమిషన్

## ఎదుట ముగిసిన కేసీఆర్ విచారణ

- కాళేశ్వరం కమిషన్ విచారణకు భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరయ్యారు.
- బీఆర్కే భవన్‌లో జస్టిస్ పీసీ ఘోష్ కేసీఆర్‌ను ప్రశ్నించారు.
- కాళేశ్వరం ప్రాజెక్టు రీ-ఇంజనీరింగ్, ఆనకట్టల నిర్మాణం, ఒప్పందాలు, కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, నీటి నిల్వలపై విచారణ జరిగింది.
- ఇప్పటివరకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ 114 మందిని విచారించింది.
- గతంలో మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావులను కూడా కమిషన్ విచారించింది.

2లో..



### ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించిన కేసీఆర్


ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పరామర్శించారు.



2లో..

## రక్షణశాఖ సహకారంతో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు

శ్రీశైలం ఎడమ కాలువ సొరంగం పనుల పునరుద్ధరణకు సిద్ధమవుతున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.



హైదరాబాద్: శ్రీశైలం ఎడమ కాలువ సొరంగం పనుల పునరుద్ధరణకు సిద్ధమవుతున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మిగిలిన 9కి.మీ సొరంగం పనులు వచ్చే రెండేళ్లలో పూర్తి చేయడానికి చర్యలు చేపడుతున్నామన్నారు. ఇవాళ రక్షణ మంత్రిత్వశాఖతో జరిగిన భేటీలో ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ నుంచి ఎస్ఎల్‌బీసీ సొరంగం పూర్తి చేయడానికి సహకారం కావాలని కోరగా..

## ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారు



ములుగు: గత భారాస ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం, ధరణి, మిషన్ భగీరథ పథకాలు పెద్ద స్కామ్ అని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. ములుగులో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రాజెక్టుల పేరుతో పింక్ వ్యవస్థను బలోపేతం చేసుకున్నారని ధ్వజమెత్తారు. జాతిపితగా ప్రకటించుకునే వ్యక్తి దర్యాప్తు సంస్థ ముందు విచారణకు వచ్చారని, ఎంతటి వారైనా తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని హైకోర్టులో 4 పిటిషన్లు



2లో..

తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టులో నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి.

# నా వద్ద ఉన్న శాఖలనే కొత్త మంత్రులకు ఇస్తా

మొదటిపేజీ తరువాయి
సీఎం దగ్గర హెూం శాఖ, మున్సిపల్, విద్య, క్రీడలు సహా 11 శాఖలు ఉన్నాయి. ఈ శాఖల నుంచే కొత్త మంత్రులకు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో పాత మంత్రుల శాఖల మార్పు లేనట్లేనని తెలుస్తోంది. హైదరాబాద్ వచ్చిన వెంటనే పోర్ట్ ఫోలియోలు అలాట్ చేయనున్నట్లు తెలిపారు.
మంత్రి వర్గ విస్తరణ, కొత్త శాఖల కేటాయింపు లో భాగంగా సీఎం ఢిల్లీకి వెళ్లారన్న ఊహాగానాలను కొట్టిపడేశారు. తాను ఢిల్లీకి వచ్చింది కర్ణాటక, తెలంగాణ లో కులగణన సక్సెస్ అయిన విషయాన్ని పంచుకోవడానికేని చెప్పారు సీఎం రేవంత్.
తెలంగాణలో ఇటీవలే మంత్రి వర్గ విస్తరణ చేపట్టిన విషయం తెలిసిందే. కొత్తగా వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి లకు మంత్రి పదవులు కేటాయించగా... వారికి ఏ శాఖ ఇస్తారనే ఊహాగానాలు పెరిగిన వేళ సీఎం క్లారిటీ ఇచ్చారు.

**తెలంగాణకు ప్రధాన అడ్డంకి కిషన్ రెడ్డి.. ప్రధాన శత్రువు కేసీఆర్ కుటుంబం:**
మీడియాతో చిట్ చాట్ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రధాన అడ్డంకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డినే అని అన్నారు. అదే విధంగా తెలంగాణకు కేసీఆర్ కుటుంబమే ప్రధాన శత్రువని విమర్శించారు. కిషన్ రెడ్డి, కేసీఆర్ ఒక్కటేనని ఈ సందర్భంగా అన్నారు.

**నేను ఉన్నంత వరకు కేసీఆర్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ లోకి ఎంట్రీ ఉండదు:**
కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని చెప్పిన కవిత మళ్లీ ఆ గ్రూప్ తో ఎలా కలిసిందని సీఎం రేవంత్ ప్రశ్నించారు. దెయ్యాలున్నాయని చెప్పి ఆ గ్రూప్ తోనే కమిషన్ విచారణకు పోయిందని విమర్శించారు. దెయ్యాల్లో ఆమెకూడా భాగం అయిందా? అని ప్రశ్నించారు. వాళ్లందరూ ఒక్కటేనని, వాళ్లను ఎవరూ పట్టించుకుంటలేరనే అందరు కలిసి కొత్త చర్చకు తెర లేపారని అన్నారు.
కవిత కాంగ్రెస్ లో చేరుతుందనే ఊహాగానాలను కొట్టిపారేశారు సీఎం రేవంత్. కవిత కొత్త పార్టీ పెట్టుకుంటుందేమో.. కాంగ్రెస్లో ఎందుకు చేరుతదని ప్రశ్నించారు. తాను ఉన్నంత వరకు కేసీఆర్ కుటుంబానికి కంగ్రెస్ లోకి ఎంట్రీ లేదని ఈ సందర్భంగా అన్నారు సీఎం.

## ఫిట్ నెస్ లేని ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులను సీజ్ చేయాలి

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 11:




నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఫిట్నెస్ లేని ప్రైవేట్ విద్యా సంస్థల బస్సులను తనిఖీలు నిర్వహించి బస్సులను సీజ్ చేయాలని మరియు ఆయా విద్యా సంస్థలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు .ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో రాహుల్ కుమార్ పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 780 పైగా ప్రైవేట్ విద్యాసంస్థల బస్సులు ఉన్నాయని విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న గాని పూర్తిస్థాయిలో అనేక బస్సులకు ఫిట్ నెస్ చేయించలేదని, ఫిట్నెస్ చేయించకపోవడం వలన గత ఏడాది అనేక సంఘటన జరిగి విద్యార్థులకు గాయాలయ్యాయని, ఫిట్నెస్ లేకుండా నడిపితే విద్యార్థులతో ప్రాణాలతో చెలగాటమే అని జీవో నెంబర్ 35 ను పాటించడం లేదని అన్నారు. కొన్ని విద్యాసంస్థలు కాలం చెల్లిన బస్సులను ఇంకా నడుపుతున్నారని గతంలోని అనేక ప్రమాదాలు జరిగిన సందర్భాలు అనేకం ఉన్నాయని అన్నారు .జిల్లా రవాణా శాఖ అధికారులు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించి ఫిట్నెస్ లేని బస్సులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు దేవిక,నిఖిల్, దుర్గాప్రసాద్, వేణు తదితరులు పాల్గొన్నారు

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించం

**- పోలీస్ కమిషనర్ సాయి చైతన్య తెలియజేశారు.**

నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 11 :



శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని సీ పీ సాయి చైతన్య హెచ్చరించారు.
ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సిర్నాపల్లి గ్రామంలో ఈ మద్య కాలంలో మాజీద్ ఖాన్, వారి కుటుంబ సభ్యుల పై పాత కక్షలు మనసులో పెట్టుకొని తాళ్ల నవీన్, టేకుమల్ల మనోజ్, గొల్ల అశోక్, సంఘముల నిఖిల్, వడ్లూరి రంజిత్ కుమార్, కటికే రమేష్ వీరందరూ కలిసి దాడి చేయడం జరిగిందని సిపి సాయి చైతన్య తెలిపారు. ఈ దాడిలో పాల్గొన్న వారిపై కేసు నమోదు చేసి, కేసు పై పక్కగా ఇన్వెస్టిగేషన్ చేసి, ఎవ్వరు ఈ చర్యకు కారకులో వారిని గుర్తించి రిమాండ్ చెయ్యడం జరిగిందన్నారు.
నిజామాబాద్ పోలీస్ కమీషనరెట్ పరిధిలో ఎవ్వరయిన భవిష్యత్తులో ఎలాంటి అల్లర్లకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించడానికి ప్రయత్నించిన వారిపై పూర్తి స్థాయి" నిఘా వ్యవస్థ" ఉంటుందని ప్రతీ ఒక్కరు తమ నడవడికను మార్చు కోవాలని, లేనిపక్షంలో వారి పై తగుచర్యలు తీసుకోవడం జరుగుతుందని సి పి హెచ్చరించారు. ఎవ్వరికైనా వ్యక్తిగత ప్రతిష్టకు భంగం
కలిగించడం లేదా సమాజంలో ఉద్రిక్తతలను రేపే విధంగా వ్యవహారించిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, హెచ్చరించారు. పోలీస్ శాఖాపరంగా శాంతియుత వాతావారణం నెలకొల్పేందుకు నిర్విరామంగా కృషి జరుగుతుందని, ప్రజల సహాకారం అత్యంత ప్రధానమైనదని వెల్లడించారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి సమాచారం ఎవ్వరికైనా తెలిసిన మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని లేదా ఈ దిగువ తెలియజేసిన ఫోన్ నెంబర్లకు తెలియజేయగలరు. సమాచారం ఇచ్చిన పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి వివరాలు ఈ క్రింది నెంబర్లకు తెలియజేయాలన్నారు.

## జమ్మూకశ్మీర్‌లో చేపట్టే ప్రాజెక్టుల్లో నిల్వ సామర్థ్యం పెంపు..!

మొదటిపేజీ తరువాయి
జమ్మూకశ్మీర్‌లో హైడ్రో పవర్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెంపుపై ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని కేంద్ర విద్యుత్తుశాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తెలిపారు. నిర్మాణ ప్రతిపాదనల్లో ఉన్న ప్రాజెక్టుల్లో అంతకుమించి ఇప్పుడు ఎటువంటి మార్పులు చేయడం లేదని చెప్పారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు.
"సింధు జలాల ఒప్పందం విషయానికి వస్తే.. ప్రతిపాదనల్లో ఉన్న ప్రాజెక్టుల్లో ఎటువంటి మార్పులు లేవు. ఎందుకంటే వీటి సాంకేతిక అంశాలు ఇప్పటికే నిర్ణయించేశారు. కొన్ని ప్రాజెక్టులు ప్రారంభ దశలోనే ఉన్నాయి. వాటిల్లో విద్యుత్తు ఉత్పత్తిని ఎక్కువగా చేసేందుకు మరింత నీటినిల్వ సామర్థ్యం పెంచవచ్చు" అని తెలిపారు.
ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం పాక్‌తో ఉన్న సింధుజలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. వాస్తవానికి ఈ ఒప్పందం కారణంగానే ఇన్నాళ్లూ సింధు, దాని ఉప నదులపై భారత్ హైడ్రోఎలక్ట్రిక్ ప్లాంట్ల నిర్మాణం కష్టంగా మారింది. దీంతోపాటు నీటినిల్వ సామర్థ్యం పెంచడం కూడా ఇబ్బందికరంగా మారింది. కానీ, ఇప్పుడు ఒప్పందాన్ని నిలిపివేయడంతో.. కొత్త ప్రాజెక్టులతో పాటు నీటి నిల్వను కూడా పెంచే అవకాశం లభించింది.
ప్రస్తుతం సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ జమ్మూకశ్మీర్‌లో నాలుగు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులను ఆమోదించింది. కానీ, ఇవి ఇంకా నిర్మాణ పనులను ప్రారంభించాల్సి ఉంది. వీటిల్లో సింధుపై న్యూ గందర్బాల్ ప్రాజెక్టు, చీనాబ్‌పై కిర్తాయ్-2, సవల్‌కోట్, జీలంపై ఉరి-1,2 ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయి.
సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. వీటి సగటు వార్షిక ప్రవాహం 33 మిలియన్ ఎకరాల అడుగులు (ఎమ్ఏఎఫ్)గా ఉంది. సింధు నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌లపై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. వీటి సామర్థ్యం 135 ఎంఏఎఫ్‌గా ఉంది. ఈ నదీ జలాల వినియోగ సమాచారాన్ని పంచుకోవడానికి ఒప్పందం కింద

## రక్షణశాఖ సహకారంతో ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు

మొదటిపేజీ తరువాయి
అంగీకరించినట్టు చెప్పారు. శ్రీశైలం పులుల సంరక్షణ కేంద్రంగా ఉన్నందున హెలికాప్టర్ సర్వే చేసి.. తదుపరి పనులు మొదలు పెట్టాలని చూస్తున్నామన్నారు. ఆర్మీలో ఉన్న కల్నల్ పరీక్షిత్ మెహరా, సరిహద్దు రోడ్డు సంస్థమాజీ డీజీ జనరల్ హర్పాల్ సింగ్‌ను డిప్యూటేషన్‌పై తెలంగాణకు పంపేందుకు కేంద్రం అంగీకరించిందన్నారు. పరీక్షిత్ మెహరాను ప్రత్యేక కార్యదర్శిగా, జనరల్ హర్పాల్‌సింగ్‌ని గౌరవ సలహాదారుగా తీసుకుంటున్నామని తెలిపారు. వీరిద్దరి సహకారంతో రాష్ట్రంలో చేపట్టిన అన్ని సొరంగాల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. డెన్మార్క్ నుంచి అత్యాధునిక ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పరికరాలు తీసుకొస్తున్నామని వివరించారు. వీటి ద్వారా 44 కి.మీ మొత్తం సొరంగం భూమిపై నుంచే.. భూమి లోపల కిలోమీటరు వరకు పరిస్థితి తెలుసుకుని తదుపరి చర్యలకు ఉపకరిస్తుందన్నారు. ఈ సర్వే ద్వారా సొరంగం వాస్తవ పరిస్థితి అంచనా వేయొచ్చన్నారు. హెలికాప్టర్‌కు లైడార్ కూడా ఏర్పాటు చేసి సర్వే చేస్తామని ఉత్తమ్ కుమార్‌రెడ్డి వివరించారు. వైమానిక దళ హెలికాప్టర్లు, పవన్ హన్స్ హెలికాప్టర్ల సాయం కూడా అడిగామన్నారు. ఎన్‌జీఆర్ఐ నిపుణులు ప్రొఫెసర్ తివారీ, ధన్‌బాద్‌లోని ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ సహకారం కూడా తీసుకుంటామన్నారు. జులై 12 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, వారం రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.
"44 కి.మీ ఎస్ఎల్‌బీసీ సొరంగం మధ్యలో గాలికూడా చొరబాటుకు అవకాశం లేకుండా నిర్మాణం చేపట్టారు. ఇరుక్కు పోయిన టీబీఎం తీయడానికి సాధ్యం కాదు కాబట్టి .. పక్క నుంచి సొరంగం తవ్వకం చేపడతాం. సీతారామ, దేవాదుల ఇంకా పెండింగ్‌లో ఉన్న అన్ని టన్నెల్ ప్రాజెక్టులకు కొత్త టెక్నాలజీ ఉపయోగించి పూర్తి చేస్తాం" అని ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

## గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని హైకోర్టులో 4 పిటిషన్లు

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్-1 నియామకాలపై స్టే ఎత్తివేయాలని కోరుతూ హైకోర్టులో నాలుగు పిటిషన్లు దాఖలయ్యాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాల కేటాయింపు, మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పలువురు అభ్యర్థులు గతంలో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. గత నెలలోనే ఈ పిటిషన్లపై వాదనలు జరిగాయి. పునర్‌మూల్యాంకనం చేయాలని లేదా మరోసారి మెయిన్స్ నిర్వహించాలని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోరారు. అభ్యర్థులు కేవలం అపోహపడుతున్నారని, నిపుణులతో మెయిన్స్ పత్రాల మూల్యాంకనం చేయించామని టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గ్రూప్-1 నియామకాలు ఆలస్యమైతే ఎంపికైన అభ్యర్థులు నష్టపోతారని పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయస్థానం గ్రూప్-1 నియామకాలపై స్టే విధించింది. సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేయొచ్చని ఆదేశించింది.
గ్రూప్-1 నియామకాలపై విధించిన స్టేను ఎత్తివేయాలని కోరుతూ గ్రూప్-1కు ఎంపికైన నలుగురు అభ్యర్థులు ఉన్నత న్యాయస్థానంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ రోజు విచారణ సందర్భంగా స్టే వెకెట్ పిటిషన్లపై వాదనలు జరిగాయి. కౌంటరు దాఖలు చేయడానికి టీజీపీఎస్సీ, ఇతర న్యాయవాదులు సమయం కోరారు. విచారణను ఆలస్యం చేయొద్దని, దీని వల్ల ఎంపికైన అభ్యర్థులకు ఇబ్బందులు ఉంటాయని హైకోర్టు తెలిపింది. వినిపించిన వాదనలే మళ్లీ వినిపించొద్దని, ఈనెల 30న పూర్తి స్థాయి వాదనలు వింటామని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## ప్రధానితో భేటీ కావాలంటే ఆర్టీపీసీఆర్ టెస్టు తప్పనిసరి!

మొదటిపేజీ తరువాయి
దేశంలో కొవిడ్ వ్యాప్తి రోజురోజుకీ పెరుగుతోంది. తాజాగా ఈ వైరస్ బారిన పడినవారి సంఖ్య 7వేలు దాటింది. దేశంలో కేసులు పెరుగుతుండడంతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ సూచించింది. ఈ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ని కలిసే మంత్రులు, ప్రభుత్వ అధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంఓ సూచించినట్లు అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ బుధవారం విడుదల చేసిన అధికారిక తాజా డేటా ప్రకారం.. గత 24 గంటల్లో దేశంలో 306 కొత్త కేసులు నమోదవడంతో ప్రస్తుతం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121లకు చేరింది. దేశంలో కొవిడ్ మృతుల సంఖ్య 74కు పెరిగింది. కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు ఉండగా.. గుజరాత్, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ తర్వాతి స్థానాల్లో ఉన్నట్లు

## కాళేశ్వరం డాక్యుమెంట్లన్నీ బయటపెడతా: సీఎం రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
ఢిల్లీ: తాను ఉన్నంత వరకు కాంగ్రెస్‌లోకి మాజీ సీఎం కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రానికి ఆ కుటుంబమే ప్రధాన శత్రువని మండిపడ్డారు. ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడారు.
ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో ఎలాంటి చర్చ జరగలేదని సీఎం చెప్పారు. హైదరాబాద్ వచ్చాక అందరితో సంప్రదించి శాఖలు నిర్ణయిస్తామని తెలిపారు. కర్ణాటక కులగణనపై మాత్రమే అధిష్ఠానం వద్ద చర్చలు జరిగాయన్నారు. కాళేశ్వరంపై రెండు రోజుల్లో మీడియా సమావేశం నిర్వహిస్తానని రేవంత్‌రెడ్డి వెల్లడించారు. కాళేశ్వరం డాక్యుమెంట్లు అన్నింటినీ బయటపెడతానన్నారు. తెలంగాణకు సంబంధించి కేంద్రంలో అన్నింటికీ అడ్డుపడుతోంది కిషన్‌రెడ్డేనని ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకూ ఆయన నిధులు సాధించలేదని విమర్శించారు.

## కాళేశ్వరం కమిషన్ ఎదుట ముగిసిన కేసీఆర్ విచారణ

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. ఆయన్ను పీసీ ఘోష్ కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పలు ప్రశ్నలు సంధించింది. 115వ సాక్షిగా ఆయన్ను విచారించింది. విచారణ ముగిసిన అనంతరం కేసీఆర్ అభిమానులు, కార్యకర్తలకు అభివాదం చేస్తూ బీఆర్కే భవన్ నుంచి కారులో బయలుదేరి వెళ్లారు. ఆయన వెంట హరీశ్‌రావు ఉన్నారు.

**ఆనకట్టల నిర్మాణంపై నిర్ణయం ఎవరిది.. ప్రశ్నించిన కమిషన్**
విచారణ సందర్భంగా కేసీఆర్‌ను కాళేశ్వరం కమిషన్ 18 ప్రశ్నలు అడిగింది. ఆనకట్టల నిర్మాణానికి ఎవరు నిర్ణయం తీసుకున్నారని ప్రశ్నించింది. ఈక్రమంలో కాళేశ్వరం రీఇంజినీరింగ్ గురించి కేసీఆర్ వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం ఉందా అని కమిషన్ ప్రశ్నించింది. క్యాబినెట్, ప్రభుత్వ ఆమోదంతోనే ఆనకట్టల నిర్మాణం జరిగిందని కేసీఆర్ బదులిచ్చారు. వ్యాప్కోస్ సిఫారసుల ప్రకారమే నిర్మాణం జరిగిందని.. అన్ని అనుమతులు తీసుకున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అన్ని అంశాలతో ఉన్న పుస్తకాన్ని కమిషన్‌కు అందజేశారు.
కాళేశ్వరం కార్పొరేషన్ గురించి కమిషన్ ఆరా తీసింది. కొత్త రాష్ట్రంలో నిధులను దృష్టిలో ఉంచుకొని కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు కేసీఆర్ తెలిపారు. ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. బ్యారేజీల్లో నీటి నిల్వ గురించి కేసీఆర్‌ను కమిషన్ అడిగింది. ఎంత నీరు నిల్వ చేయాలన్నది ఇంజినీర్లు చూసుకుంటారని కేసీఆర్ చెప్పారు. బ్యారేజీల నిర్మాణ స్థలం ఎంపిక, మార్పు సాంకేతికపరమైన అంశమన్నారు. నీటి లభ్యత దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టినట్లు తెలిపారు. జీవో నంబర్ 45ను, ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ బుక్‌ను కమిషన్‌కు అందజేశారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించిన కేసీఆర్

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పరామర్శించారు. కాలు జారి కిందపడటంతో గాయపడి సోమాజీగూడ యశోద ఆసుపత్రిలో పల్లా చికిత్స పొందుతున్నారు. భారాస నేతలతో కలిసి యశోద ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్.. పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పలువురు భారాస నేతలు పల్లాను పరామర్శించిన వారిలో ఉన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

**- అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 11**

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. ఈ దిశగా ఇప్పటికే తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో వివిధ శాఖల సమన్వయంతో నిజామాబాద్ జోన్ పరిధిలో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను అందిస్తున్నాయని అన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు వీలుగా యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ బుధవారం తన ఛాంబర్లో ఆవిష్కరించారు. వివిధ శాఖల సహకారంతో తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు, నిర్వహించిన దాడులు, స్వాధీనం చేసుకున్న మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల గురించి ఆ విభాగం నిజామాబాద్ జోన్ డీఎస్పీ సోమనాథం అదనపు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇటీవలి కాలంలోనే సుమారు రూ. 42.98 కోట్ల విలువ చేసే ఆల్ప్రాజోలం నిల్వలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. అల్ప్రాజోలం విక్రేతలను పట్టుకుని పకడ్బందీ విచారణ జరపడం ద్వారా పొరుగునే ఉన్న మహారాష్ట్రలోని పలు జిల్లాలలో వాటి మూలాలు ఉన్నట్లు కనుగొని అనేక కంపెనీలపై దాడులు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా కల్తీ కల్లు తయారీ కోసం వినియోగించే అల్ప్రాజోలం నిల్వలు పెద్ద ఎత్తున పట్టుబడ్డాయని అన్నారు. యాంటీ నార్కోటిక్స్ బ్యూరో పనితీరును అదనపు కలెక్టర్ అభినందిస్తూ, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. ప్రజలకు ప్రాణాంతకంగా పరిణమించే అల్ప్రాజోలం, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, గంజాయి వంటి మత్తు పదార్థాలను పూర్తిగా నిర్మూలించే దిశగా అంకితభావంతో ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని హితవు పలికారు. నిరంతర దాడులు కొనసాగిస్తూనే, వీటి పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ వారిని చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తూ అనేక చర్యలు చేపడుతోందని అదనపు కలెక్టర్ గుర్తు చేశారు. ఎక్కడైనా గంజాయి, క్లోరల్ హైడ్రేట్, డైజోఫామ్, అల్ప్రాజోలం వంటి వాటి రవాణా, విక్రయాలు జరుగుతున్నట్లు గమనిస్తే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు కూడా ఫోన్ చేసి సమాచారం తెలియజేయవచ్చని అదనపు కలెక్టర్ ప్రజలకు సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతారని అన్నారు. పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సహకార శాఖ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో 50% ఫీజు రాయితీ కల్పించాలి

**- టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో డిఈవో కి వినతి**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 11 :**

నిజామాబాద్ జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో 50% ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టి డబ్ల్యూజెఎఫ్) ప్రతినిధులు కోరారు. బుధవారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిఇఓ అశోక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీడబ్లుజేఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాస్కర్, రామచందర్ మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా విలేకరులు పనిచేస్తుంటారని.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరింపజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. అలాంటి జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో తమ కుటుంబాలను నెట్టుకొస్తున్నారని తెలిపారు. కావున ప్రైవేట్ విద్యా సంస్థలలో, కార్పోరేట్ స్కూళ్ళలో చదువుకునే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50% రాయితీ కల్పించాలని కోరారు. అయితే గతంలో విద్యాశాఖ నుంచి ఫీజు రాయితీ కల్పించాలని ఉత్తర్వులు వెలువడ్డపటికి కొన్ని ప్రైవేటు స్కూలు రాయితీ కల్పించలేదని డీఈవో దృష్టికి తీసుకొచ్చారు. డీఈవో స్పందిస్తూ ఫీజు రాయితీ కల్పిస్తామని తెలిపారు. రాయితీ ఇవ్వని విద్యాసంస్థల పై తమ దృష్టికి తీసుకువస్తే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు వెంకటేష్, జిల్లా ప్రతినిధులు పరమేశ్వర్, మధు, కృష్ణ పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సు నిర్వహణ ను పరిశీలించిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు



**కొడంగల్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 11 :**

కొడంగల్ నియోజకవర్గంలో దౌలతాబాద్ మండల కేంద్రం లో భు భారతి సదస్సు నిర్వహించిన మండల తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది. ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట రావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యల గూర్చి మాట్లాడారు తహసీల్దార్ గారిని అడిగి తెలుసుకున్నరు. వారి సమస్యలు పరిష్కారం శాంతియుతంగా పరిష్కరించాలని కోరారు.

గత ప్రభుత్వం చేయలేని సమస్యలు కూడా పరిష్కారం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోడి వెంకట రెడ్డి గారు ,వీరన్న సార్, మరియు రెవెన్యూ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సార్ ఇకనైనా స్పందించండి గాంధీభవన్లో వినతి పత్రం అందజేత

**- ప్రకృతి ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్**



**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జూన్ 11 :**

కుత్బుల్లాపూర్ ప్రజా సమస్యలపై వినతి తీసుకుంటున్న సందర్భంలో కోల రవీందర్ ముదిరాజ్ పర్యావరణ ప్రేమికుడు వెళ్లి ఆగ్రో ఇండస్ట్రియల్ చైర్మన్ కాసుల బాలరాజుకు, వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా వినతిపత్రం అందజేశారు ఈతను పాఠ్యాంశంలో చేర్చే విధంగా ముఖ్యమంత్రికి వివరించి ఒప్పించాలని విద్యాశాఖ తెలియపరచాలని కోరడం జరిగింది వారు స్పందిస్తూ తప్పనిసరిగా విద్యాశాఖతో మరియు ముఖ్యమంత్రితో చర్చించి పాఠ్య అంశంలోవచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని ఇది నిజంగా ముఖ్యమైన సమస్యని ఎంతోమంది విద్యార్థులు ఈతరాగ భలిఆవుతున్నారని వారు వేసవికాలం వచ్చిందంటే చాలు చెరువులు, కుంటలు, నదులలో దిగి పిల్లలు యువకులు ప్రాణాలు కోల్పోతున్నారు పిల్లలు నిండు ప్రాణాలను అరికట్టాలంటే విద్యార్థి దశ నుండే ఈత ను ఒక పాఠ్యాంశంగా చేర్చి బోధన చేయాలి ఈత నేర్చుకుంటే ప్రమాదం జరిగినప్పుడు కాళ్ళు చేతులు ఆడిస్తూ ప్రమాదం నుండి బయటపడవచ్చు, ఈత పై అవగాహన లేని పిల్లలు భయంతో నీరు తాగి మునిగిపోయి ప్రమాదాలకు గురైవుతారు. ఆసమయంలో పైనయున్నవారు తాడు కర్ర, చున్నీ, దోతి లాంటి సాధనాలను అందిస్తే వారిని కాపాడవచ్చు అనే విధంగా విద్యారులకు బోధించి.. పెద్దల సాయంతో ఈత నేర్చుకున్నచో పరీక్ష లలో అధనంగా 2 మార్కులు ఇస్తామని ప్రభుత్వం ఉద్యోగాల కొరకు ప్రయత్నించే వారికి ఈత, రావాలి అని ప్రభుత్వం ప్రోత్సహిస్తే భావి ఘౌరుల ప్రాణాలను రక్షించగలరు.. ఈ విషయంపై గత 20 సంవత్సరాలుగా పోరాడుతున్న సామాజిక అవగాహనతో పోరాడుతూ గత ముఖ్య మంత్రులయిన వైస్సార్, కెసిఆర్ మరియు అధికారులకు 30జిల్లా కలెక్టర్ లకు ఎంఎల్ఏలకు ఎమ్మెల్సీ, లకు, వినతిపత్రాలు అభ్యర్థనలు ఇచ్చుచున్నాను, కాని ఫలితం శూన్యం ఖమ్మంలో సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి.. ఈ విధంగా ఒక నివేదిక ప్రకారం ఈత ఒక సాధన అని తెలియక రెండు తెలుగు రాష్ట్రాల లో 1000 నుండి 1200 మంది ఇక దేశంలో 30 వేల నుండి 50 వేల మంది విద్యార్థుల యువకుల ప్రాణాలు కేవలం ఈత రాక చనిపోతున్నారు. ఈతకు వెళ్లిన పిల్లల మరణంతో కన్న తల్లిదండ్రుల కడుపుకోత మిగిలిస్తున్నారు విచారం వ్యక్తపరచడం జరిగింది కావున ఇకనైనా ఈ సమస్యలు పరిష్కరిస్తారని నేను ఆశిస్తున్నానని కోరిన ప్రకృతి ప్రేమికుడు.

## తెలంగాణ రాష్ట్ర 9వ టీయుసీఐ మహాసభ జయప్రదం చెయ్యండి

**- టీయుసీఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ**




**నిజామాబాద్ (మన వెలుగు) జూన్ 11 :**

నిజామాబాద్ నగరంలోని ఎన్.ఆర్ భవన్, కోటగల్లీలో టీయుసీఐ రాష్ట్ర కమిటీగా ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా టీయుసీఐ రాష్ట్ర అధ్యక్షులు వనమాల కృష్ణ మాట్లాడుతూ 40 ఏళ్ల తర్వాత నిజామాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభ, టీయుసీఐ రాష్ట్ర ప్రధాన మహాసభలు జరుగుతున్నాయన్నారు. బీడీ, పరిశ్రమలో, యూనివర్సిటీ, కేజీబీవీ, మోడల్ స్కూల్ నాన్ టీచింగ్ వర్కర్స్, మున్సిపల్, గ్రామపంచాయతీ, హమాలి, ఆటో మోటార్, మిషన్ భగీరథ, భవన నిర్మాణం, ఆశ, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, సింగరేణి తదితర 14 రంగాల్లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, 17 రాష్ట్రాల్లో నిర్మాణంతో టీయూసీఐ పనిచేస్తుందన్నారు దశాబ్దాలుగా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు, చట్టాలను మోడీప్రభుత్వం రద్దుచేసే కుట్రలను చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే కార్మిక అనుకూల చట్టాలను కుదించి, 4 లేబర్ కోడ్ లను తీసుకొస్తున్నదన్నారు. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణను రూపొందిస్తామన్నారు. అందులో భాగంగానే టీయుసీఐ తెలంగాణ రాష్ట్ర మహాసభలను నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జూన్ 21, 22 తేదీల్లో నిర్వహిస్తున్నామన్నారు. 21న రాజీవ్ గాంధీ ఆడిటోరియం నుండి ర్యాలీ నిర్వహించి, పాత కలెక్టర్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తామన్నారు. 22న నేలకల్ రోడ్డులో గల ఆర్.ఎన్ కన్వెన్షన్ హాల్లో ప్రతినిధుల సభ నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వెంకన్న డి.రాజేశ్వర్ జిల్లా సహాయ కార్యదర్శులు బి.మల్లేష్, డి.కిషన్, జిల్లా కోశాధికారి సాయన్న, జిల్లా నాయకులు మురళి, కిరణ్, రవికుమార్, నాయకులు గణేష్, సాయిబాబా, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క



**ములుగు ప్రతినిధి(మన వెలుగు) జూన్11 :**

ములుగు జిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క 'అమ్మ మాట %-% అంగన్వాడి బాట' కార్యక్రమాన్ని చిన్నారులు, వారి తల్లిదండ్రులతో కలిసి ప్రారంభించారు. ఆట పాటల ఒడి %-% అంగన్వాడి బడి నినాదంతో నిర్వహించిన ర్యాలీకి మంత్రి స్వయంగా నేతృత్వం వహించారు. వేసవి సెలవుల అనంతరం అంగన్వాడి కేంద్రాలను తిరిగి ప్రారంభిస్తూ బడిగంట మోగించారు. చిన్నారులకు స్వయంగా అక్షరాభ్యాసం చేయించి, ఆప్యాయంగా వారితో మాట్లాడారు. ప్రారంభదినం సందర్భంగా చిన్నారులకు లంచ్‌లో ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ వడ్డించగా, మంత్రి సీతక్క చిన్నారులతో కలిసి భోజనం చేశారు. చిన్నారులతో సమయం వెచ్చించిన మంత్రి, వారి అవసరాలు, అభిరుచులు తెలుసుకున్నారు. అంగన్వాడి కేంద్రాలు చిన్నారి భవిష్యత్తుకు పునాదిగా నిలవాలన్న ఉద్దేశంతో, మెరుగైన సేవలు అందించాలంటూ అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు అంగన్ వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## ఏ ఐ పాఠాలు... విద్యార్థి భవిష్యత్తుకు బాటలు

**- టిపిసిసి సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్**



**మెట్ పల్లి (మన వెలుగు) జూన్ 11 :**

వేసవి సెలవులు ముగిసి, విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న ప్రస్తుత తరుణంలో తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూల్లకు తప్పనిసరిగా హాజరయ్యేలా బాధ్యత వహించాలని టిపిసిసి సీనియర్ నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమిరెడ్డి కరంచంద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం చరవాణి ద్వారా మెట్పల్లిలోని స్థానిక విలేకరులతో మాట్లాడారు. కనీస మౌలిక వసతులు కరువై, దశాబ్ద కాలంగా నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ ప్రస్తుత ప్రభుత్వం విద్య రంగానికి విశేష ప్రాధాన్యమిస్తోందని, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సైతం మౌలిక వసతులు కల్పించిందని అన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం.. గత విద్యా సంవత్సరంలో వెనుకబడిన విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యం మెరుగుపరిచేందుకు వీలుగా ప్రయోగాత్మకంగా చేపట్టిన "కృత్రిమ మేధా" పాఠం లపై క్లాసులు నిర్వహించిందని, ప్రభుత్వ పాఠశాలల్లో "కృత్రిమ మేధా" (ఏ ఐ) పాఠం లపై విద్యార్థులు ఆసక్తి ప్రదర్శించారని, దీంతో ప్రభుత్వం ప్రస్తుతం విద్య సంవత్సరంలో ఏ ఐ సాయంతో జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన ప్రాథమిక పాఠశాలలే కాకుండా, ప్రస్తుత విద్యా సంవత్సరంలో 50 శాతానికి పైగా ఏఐ తరగతులు కొనసాగించాలని విద్యాశాఖ భావిస్తుందని అన్నారు. కంప్యూటర్లో పాఠం వినడం, నేర్చుకునే అవకాశం దక్కడంతో విద్యార్థులు ఉత్సాహం చూపుతున్నారని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలకు చెంది ఆర్థిక స్థోమత లేని ఎందరో తల్లిదండ్రులు ఇంగ్లీష్ మీడియం పై మోజు, కార్పొరేట్ స్కూల్లపై వ్యామోహంతో ఎన్ని కష్టాలు భరించైనా అప్పో, సప్పొ, చేసి అధిక ఫీజులు చెల్లిస్తున్నారని, ఈ నేపథ్యంలో దీన్ని అధిగమించడానికి ప్రభుత్వం అన్ని హంగులతో కూడిన ప్రభుత్వ పాఠశాలల్లో, నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యా బోధన నిర్వహిస్తుందని, దీనిని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## భూ భారతి చట్టం ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం

**- అధికారులు తప్పు చేస్తే చర్యలు తప్పవు**

**- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




**ములుగు ప్రతినిధి (మన వెలుగు ) జూన్ 11 :**

రాష్ట్రంలోని నిరుపేద రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, ఈ చట్టం ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రం లోని రైతు వైదిక లో మంత్రి సీతక్కతో పాటు ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్ పాల్గొన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని భూభారతి చట్టం రెవిన్యూ అవగాహన సదస్సు నిర్వహించారు. భూ సమస్యల గురించి రైతులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు తెచ్చిన ధరణి చట్టంతో రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, పేద రైతులకు న్యాయం జరగకుండా పెద్ద రైతులకు న్యాయం జరిగిందని అన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన ఈ చట్టంలో ప్రతి సమస్యను పరిష్కరించడానికి వీలు కల్పించడం జరిగిందని, అర్హులైన వారందరికీ అండగా ఉండేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, అధికారులు తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ వ్యవసాయం సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు పట్టాలు అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అనేక అంశాలతో భూ భారతి చట్టాన్ని పొందుపరిచారని, చట్టం అమలుపై రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా తీసుకొని విజయవంతం చేశారని అన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ భూములపై హక్కులు పొందడానికి చట్టం ఎంతగానో దోదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైసలుగా అశోక్ అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, రైతులు సంబంధిత అధికారులు , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హత్య చేసిన రిటైర్డ్ ఎస్సై కొడుకు

**- తాగిన మైకంలో ఇరువురి మధ్య ఘర్షణ.**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 11:**

నిజామాబాద్ నగర శివారులోని పాంగ్రా వాగు వద్ద సోమవారం రాత్రి జరిగిన హత్య కేసులో విస్తు పోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. పదవి విరమణ పొందిన ఓ ఎస్ఐ కుమారుడు ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైనట్లు తెలిసింది. హత్యను సవాల్ గా స్వీకరించిన పోలీసులు సీరియస్ గా దర్యాప్తు చేపట్టారు. హత్య జరిగిన కొన్ని గంటల్లోనే నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. తమదైన శైలిలో విచారణ చేపట్టగా హత్యకు దారి తీసిన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. నగరంలోని ఆర్య నగర్ కు చెందిన వసంతరావు రిటైర్డ్ ఎస్సై కొడుకు ఇద్దరు కలిసి సోమవారం రాత్రి పాంగ్రా కల్లు బట్టిలో కల్లు సేవించినట్లు తెలిసింది. తాగిన మైకంలో ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసుకోగా, వసంతరావు పై రిటైర్డ్ ఎస్సై కొడుకు దాడి చేశాడు. దాడితో అక్కడి నుండి వెళ్ళిపోతున్న వసంతరావు తనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తాడనే భయంతో వసంతరావుని వెంబడించాడు. అక్కడే ఉన్న బండరాయితో తలపై, ముఖంపై మోది అక్కడి నుండి పారిపోయాడు. తీవ్ర గాయాలైన వసంతరావు అక్కడికక్కడే తీవ్ర రక్తస్రావమై చనిపోయాడు.

# ప్రతి పేదవాడి సొంతింటి కల ప్రభుత్వం లక్ష్యం

**- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విఫలమైన డబుల్ బెడ్‌రూం హామీ**
**- ప్రతి అర్హుడికి ఇండ్ల మంజూరే లక్ష్యంగా ప్రజాప్రభుత్వం మంత్రి లక్ష్మణ్**

**గొల్లపెల్లి (మన వెలుగు)జూన్ 11**
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని శ్యాంసుందర్ రెడ్డి ఫంక్షన్ హాల్లో ప్రభుత్వం తరపున మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్,జిల్లా ఆర్డీవో గతో కలిసి పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేసారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తరపున మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనందుకు చాలా సంతోషంగా ఉందని, ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రతి పేదింటి వారి సొంత ఇంటి కలను నెరవేర్చాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టి దాన్ని అమలు చేస్తూ ముందుకు వెళ్లడం జరుగుతుందని,ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక్కో గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించడం జరిగిందని,ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా ఆరువందల స్క్వేర్ ఫీట్స్లో ఇంటి నిర్మాణం చేపట్టాలని దానికి అనుగుణంగా నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని,పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన గ్రామాల్లో కొంత మంది లబ్ధిదారులు ఇంటి నిర్మానాణాలు ప్రారంభించడం లేదని,వారు కూడా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించాలని,ఇంకా ఎవరైనా అర్హత ఉండి ఇల్లు రాని వారు ఉంటే నన్ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆర్డీవో మధుసూదన్ గౌడ్ ఎస్సీ కార్పొరేషన్ కిషోర్ ఎమ్మార్వో వరంధన్ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ వైస్ చైర్మన్ రాజిరెడ్డి ఎంపీడీవో రాంరెడ్డి సంబంధిత అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి.జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఇన్ మాస్కో ఉష్ స్పోర్ట్స్ చాంపియన్ మహ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ కు ఘనసన్మానం

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 11**
రష్యాలో 2025 నిర్వహించిన ఇన్ మాస్కో ఉష్ స్పోర్ట్స్ చాంపియన్ లో నవీపేట మండల వాసి మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ బంగారు పథకాన్ని సాధించడం ఆనందదాయకమని నవీపేట్ మండల తహసిల్దార్ వెంకటరమణ అన్నారు. నవీపేట్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గోల్డెన్ తెలంగాణ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాహెర్ బిన్ జాఫర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉష్ పోటీలో బంగారు పతకం సాధించిన మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ కి మండల ఎమ్మార్వో వెంకటరమణ, మండలానికి చెందిన పలువురు పెద్దలు బుధవారం శాలువా, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ నవీపేట మండలం ఫతేనగర్ గ్రామానికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ రష్యాలో నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ విభాగం కు చెందిన ఉషు చాంపియన్షిప్ లో 17 దేశాలకు చెందిన 58 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొనగా మహమ్మద్ ఇమ్రాన్ అలీ ఖాన్ అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాన్ని సాధించడం దేశానికి గర్వకారణం అని అన్నారు. ఈ





సందర్భంగా పర్వేజ్ అహ్మద్ ఎన్ఆర్ఐ సీనియర్ కాంగ్రెస్ లీడర్ మాట్లాడుతూ ఒక మారుమూల గ్రామమైన ఫతేనగర్ నుండి అంతర్జాతీయ స్థాయికి వెళ్లి అక్కడ క్రీడల్లో గెలుపొందడం భారతదేశానికే గర్వకారణం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు బంగారు పతకం సాధించిన ఇమ్రాన్ ఆలీ ఖాన్ కు సహాయ సహకారాలు అందించాలని కోరుతానన్నారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఇమ్రాన్ అలీ ఖాన్ కు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వలు ప్రోత్సహించి మునుముందు మరెన్నో పథకాలు సాధించేందుకు సహకరించాలన్నారు. అనంతరం బంగారు పతకం గ్రహీత ఇమ్రాన్ అలీ ఖాన్ మాట్లాడుతూ నా విజయానికి కారణం తన తండ్రి సర్వర్ అలీ ఖాన్ అని ఆనందభాష్పాలతో సంతోషాన్ని వ్యక్తం





చేశారు. తన కోచ్ మొహమ్మద్ ఉమర్ బేసిక్ కోచ్ ను అందించగా అనంతరం పటియాలలో పూర్తి కోచింగ్ తీసుకున్నానని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి తనకు ఏదైనా ఉద్యోగ భరోసాతో పాటు ప్లేయర్ గా ,కోచ్ గా అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ తెలంగాణ సంక్షేమ సంఘం అధ్యక్షులు తాహెర్ బిన్ జాఫర్,ఎంఏ సుభాన్ , జన వికాస్ సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు తెడ్డు పోశెట్టి, టిఆర్ఎస్ నాయకుడు మహమ్మద్ రఫీక్, ఫతేనగర్ గ్రామస్తులు స్థానిక యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గంజాయి విక్రయం చేస్తున్న రౌడీ గ్యాంగ్ అరెస్ట్

**- అడ్డు వచ్చిన వారిని కత్తితో చంపుతానని బెదిరిస్తున్న యువకుడిని అరెస్ట్**
**- వివరాలు వెల్లడించిన ఎసిపి రాజా వెంకట్ రెడ్డి**

**నిజామాబాద్ ప్రతినిధి (మనవెలుగు) జూన్ 11:**
నిజామాబాద్ నగరంలో గంజాయి విక్రయాలు చేస్తు, రౌడీ గ్యాంగ్ తో చెట్టపట్టాలు వేసుకుని తిరుగుతూ, అడ్డు వచ్చిన వారిని కత్తితో సంచరిస్తు చంపుతానని బెదిరిస్తున్న యువకుడిని అరెస్టు చేసినట్లు నిజామాబాద్ ఎసిపి రాజా వెంకట్ రెడ్డి తెలిపారు. నిజామాబాద్ ఎసిపి కార్యాలయంలో సిసిఎస్ ఎసిపి నాగేంద్ర చారి తో కలిసి ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ.... బుధవారం నగరంలో ఫ్రూట్ మార్కెట్ గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని





స్థానిక ఒకటో టౌన్ పోలీసులకు సమాచారం అందింది. వారు సిసిఎస్, టాస్క్ ఫోర్స్ పోలీసుల సహాయంతో నగరంలోని అసద్ బాబా నగర్ కు చెందిన షేక్ ఇర్ఫాన్ అనే యువకుడిని పట్టుకున్నారు. అతని వద్ద గంజాయితో పాటు కత్తిని స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా తన పనికి అడ్డు వస్తే కత్తితో బెదిరించడంతో ఇర్ఫాన్ కు అలవాటు అని తెలిపారు. ఈ నెల 7న రాత్రి సవేరా హోటల్ వద్ద బర్సాత్ అమీర్ అనే రౌడీ షీటర్ తో కలిసి ఇర్ఫాన్, కాలు దాదా, జసీన్, ముదస్సిర్, షెహబాజ్, జునైద్, సర్ఫరాజ్, లాలా, యాసీన్, సల్మాన్, పర్వాన్, డానిష్ లతో కలిసి ఆటోలో వెళ్తున్న వ్యక్తికి కత్తులు చూపించి, పంచ్ లతో కొట్టి అతని వద్ద రు.400 లాక్కున్నారు. ఫోన్ లాక్కునేందుకు యత్నించగా అతను ఎదురు తిరగడంతో అతనిపై దాడి చేసి గాయపరిచి పరారీ అయ్యారు. అదే రోజు సాయంత్రం 7.30 ప్రాంతంలో అసద్ బాబా నగర్ వద్ద ఆర్సార్ ఆటో నగర్ వైపు బైక్ వెళుతుండగా స్థానిక పోలీసులు అతన్ని ఆపేందుకు యత్నించారు. కత్తితో వారిపై దాడి చేసి పారిపోయిన ఇర్ఫాన్ ను పట్టుకోవడంలో స్థానిక పోలీసులతో పాటు నిజామాబాద్ టాస్క్ పోర్స్ ఎసిపి నాగేంద్ర చారి, వారి సిబ్బంది సహకరించడం పట్ల సిపి సాయి చైతన్య అభినందించినట్లు ఏసీపీ తెలిపారు. ఈ విలేఖరుల సమావేశంలో సిసిఎస్ ఎసిపి నాగేంధ్ర చారీ, ఒకటవ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి తదితరులు పాల్గోన్నారు.

# గ్రామపంచాయతీల ట్రాక్టర్ల నిర్వహణ భారం అవుతుంది



**పినపాక ( మన వెలుగు) జూన్ 11 :**
కరకగూడెం మండలం పరిధిలోని 16 గ్రామ పంచాయతీల కార్యదర్శుల విధులలో తలకు మించిన భారంగా ఆర్థిక ఇబ్బందులలో కూరుకుపోతున్నాము అని తెలియజేస్తూ ఎంపిఓ మారుతికి నాటి భారాన్ని మోయలేమని ట్రాక్టర్ తాళాలను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో చెత్త సేకరణకు గత ప్రభుత్వం కొనుగోలు చేసిన ట్రాక్టర్లు నేడు పంచాయతీలకు అతిపెద్ద భారంగా తయారయ్యాయని వారు ఆవాదన వ్యక్తం చేశారు వాటికి అవుతున్న ఖర్చు వలన అప్పుల్లోకి కూరుకు పోతున్నామని ఆర్థిక భారాన్ని మోయడం మా వల్ల కాదని 16 గ్రామ పంచాయతీల కార్యదర్శులు అందరు కలిసి సంబంధిత అధికారులకు తాళాలు అందజేశామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో 16 గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు

# ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం వాహనాల దొంగలు అరెస్ట్

**- వివరాలు వెల్లడించిన ఏసీపి రాజా వెంకటరెడ్డి, టాస్క్ ఫోర్స్ ఏసిపి నాగేంద్ర చారి**



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 11:**
నిజామాబాద్ నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన రెండు వాహనాలను ఆపి బైకులకు సంబంధించిన కాగితలను చూపించమనగా బైకు పత్రాలు చూపించలేక పారిపోవడానికి ప్రయత్నించారు. వారిని పట్టుకుని విచారించగా వాహనాల దొంగతనాలు వెలుగులోకి వచ్చాయి. నిజామాబాద్ ఏసీపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపి రాజా వెంకటరెడ్డి, టాస్క్ ఫోర్స్ ఏసిపి నాగేంద్ర చారి లు మాట్లాడుతూ బోధన్ పట్టణానికి చెందిన మాలోత్ రమేష్, కటం రవి ఇద్దరు కలిసి బాసర్ రైల్వేస్టేషన్లో ఒక బైకు, తిర్మన్ పల్లి గ్రామంలో ఒక బైకు, వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలో ఒకటి, నిజామాబాద్ పట్టణంలో మూడు బైకులను దొంగిలించామని ఒప్పుకున్నట్లు తెలిపారు. దొంగతనం చేసిన బైకులను సమయం చూసి అమ్ముకుందామని ఒకచోట దాచిపెట్టగా పోలీసులు వాటిని స్వాధీనపరుచుకున్నారు. వీరు గతంలో బైక్ దొంగతనాలు చేసి జైలుకు పోయి వచ్చినా గాని ఎలాంటి మార్పు రాలేదని ఏసిపి రాజా వెంకట్ రెడ్డి అన్నారు. ఇద్దరు నేరస్తులపై ఆర్గనైజ్డ్ క్రైమ్ కింద కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలకు నరేంద్ర మోడీ ఆదర్శంగా నిలిచారు

**- దేశంలో నరేంద్ర మోడీ పరిపాలన చూసి కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు భయం పట్టుకుంది**
**- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్ రెండు ఒకటే**
**- కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే కాలేశ్వరం ప్రాజెక్ట్ అక్రమలపై సీబీఐ విచారణ చేయించాలి**
**- బీజేపీ శాసనసభ ఉపపక్ష నేత పాయల్ శంకర్**








నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 11:
నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఎగ్జిబిషన్ కార్యక్రమానికి బీజేపీ శాసనసభ పక్ష ఉపనేత, అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ . ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్న నరేంద్ర మోడీకి ప్రతి ఒక్కరు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. దేశ ప్రధాని కావాలని కలలుగంటున్న రాహుల్ గాంధీ దేశ ఆర్థిక పరిస్థితిని చేత భిన్నం చేసే విధంగా మాట్లాడడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళుండి చూడలేని కబోదిలా బిజెపిపై విమర్శలు కురిపిస్తున్నారని ఆయన అన్నారు. కానీ నరేంద్ర మోడీ పరిపాలన చూసి ప్రపంచ దేశాలు మన దేశానికి అండగా నిలుస్తున్నాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీ ఆర్ఎస్ రెండు ఒకటేనని అయన అన్నారు. కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే కాలేశ్వరం ప్రాజెక్ట్ అక్రమలపై సీబీఐ చేత విచారణ చేయించాలని ఆయన కోరారు. అవినీతి పాలనపై బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు బొంద పెట్టారని, అదే తరహాలో కాంగ్రెస్ పార్టీని త్వరలోనే ప్రజలు బొంద పెట్టే సమయం ఆసన్న మైందన్నారు. ఆపరేషన్ సింధుర్ దేశ ప్రతిష్టను పెంపొందించిందన్నారు. అలాగే పీఎం గ్రామ సడక్ యోజన క్రింద 2024 వరకు 14,331 కి. మీ రోడ్లు మంజూరై 12,800 కి.మీ పూర్తి అయ్యాయిబీ 551 వంతెనలు మంజూరై 383 వంతెనలు పూర్తయ్యాయిబీ దీనిపై ?4,948 కోట్లు వ్యయం జరిగింది. మరియు పీఎం జన ఆరోగ్య యోజన (ఆయుష్మాన్ భారత్) కింద ఇప్పటివరకు మొత్తం 82,59,718 ఆయుష్మాన్ కార్డులు జారీ చేయబడ్డాయిబీ గత 30 రోజుల్లో 6,268 కార్డులు విడుదలయ్యాయి.2019 నుండి 2025 వరకు, జాతీయ రహదార్లు మొత్తం 1,488 కిలోమీటర్లు నిర్మించబడినవి, దీనిపై 19,000 కోట్లు వ్యయం జరిగింది.
తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలంగా ఉందని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా విజయం మాదేనని ఆయన అన్నారు.
ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్. రాజు, పోతన్కర్ లక్ష్మీనారాయణ, బూర్గుల వినోద్ కుమార్, అమంద్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా జాయింట్ కలెక్టర్ వినతి పత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు

**- ఏబీవీపీ ఇందూరు విభాగ్ కన్వీనర్ కైరె శశిధర్.**

**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూన్ 11 :**





నిజామాబాద్ జిల్లాలోని ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు స్కాలర్షిప్లు గత మూడు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్స్ రాకపోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్న ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు( విజయ్ రూలర్ ఇంజనీరింగ్ కాలేజ్ మరియు క్షత్రియ కాలేజా ఆఫ్ ఇంజనీరింగు పాలిటెక్నిక్ విద్యార్థులు పై చదువులు చదవడానికి అవసరమైనటువంటి సర్టిఫికెట్లను ఇవ్వకుండా విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేస్తూ చదువుకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్న ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు చేస్తున్నాయి కావున విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇచ్చే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది లేనియెడల రాబోవు రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి బాలకృష్ణ శశాంక్ రంజిత్ మున్న దినేష్ ప్రేమ్ రాజు సన్నీ వాసు సునీత శ్రావణి హేమ రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు


# బన్నీ కథతో.. ఎన్టీఆర్ సినిమా

## రూట్ మార్చిన దర్శకుడు త్రివిక్రమ్





ప్రస్తుతం గత కొన్నిరోజులుగా త్రివిక్రమ్ తరువాతి ప్రాజెక్ట్స్ గురించే చర్చ నడుస్తోంది. పుష్ప 2 తరువాత అల్లు అర్జున్,. త్రివిక్రమ్‌తో ఒక సినిమా చేయాల్సి ఉంది. డైనమిక్ ద్యూ అనే పేరుతో బన్నీ – త్రివిక్రమ్ సినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు కూడా. ఇక పుష్ప 2 తరువాత.. బన్నీ, అట్లీ సినిమాను ఓకే చేయడంతో పాటు పట్టాలు కూడా ఎక్కించేశాడు. అట్లీ– సినిమా అవ్వడానికి దాదాపు ఏడాది పడుతుంది. ఈలోపు గురూజీ.. ఎప్పటినుంచో వెంకటేష్ తో ఒక సినిమా చేయాలనుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు ఆ సినిమాను పట్టాలెక్కించి పనిలో ఉన్నాడు. ఇక ఇది కాకుండా రామ్ చరణ్ తో కూడా మరో సినిమాను ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే చరణ్ కు కథ వినిపించడం, ఆయన ఓకే చెప్పడం కూడా జరిగిందట. అయితే చరణ్ తో సినిమా అనేసరికి.. అది బన్నీకి వినిపించిన కథనే అని టాక్ నడిచింది. అందుతున్న సమాచారం ప్రకారం.. చరణ్ కు గురూజీ చెప్పిన కథ బన్నీది కాదట. అది పూర్తిగా వేరని తెలుస్తోంది. ఇక బన్నీకి చెప్పిన కథను త్రివిక్రమ్.. ఎన్టీఆర్ కు చెప్పడానికి రెడీ అయ్యినట్లు– తెలుస్తోంది. అట్లీ– సినిమా తరువాత అయినా త్రివిక్రమ్ సినిమాకు బన్నీ గ్రీన్ సిగ్నల్ ఇస్తాడా అనే నమ్మకం లేదు. దీంతో బన్నీతో సినిమాను క్యాన్సిల్ చేసుకొని ఆ కథను ఎన్టీఆర్ తో చేయాలని చూస్తున్నాడని టాక్. మైథలాజికల్ జోనర్ కాబట్టి.. ఎన్టీఆర్ బాగా సెట్ అవుతాడని, ఈ కథకు ఎన్టీఆర్ కూడా ఓకే చెప్పేలా ఉన్నాడని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ఎన్టీఆర్ త్రివిక్రమ్ కాంబోలో అరవింద సమేత లాంటి హిట్ పడింది. ఇప్పుడు ఈ కాంబో రిపీట్ అవుతుంది. ఈ ఏడాదిలోనే గురూజీ.. వెంకటేష్ మూవీని పట్టాలెక్కిస్తాడు. అది వచ్చే ఏడాదికి రిలీజ్ అవుతుంది. దీని తరువాత చరణ్ మూవీ. ఒకవేళ చరణ్ కనుక బిజీగా ఉంటే.. ఎన్టీఆర్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లనున్నాడట త్రివిక్రమ్. ఇంకోపక్క ఎన్టీఆర్ .. వార్ 2 ను ముగించి ప్రశాంత్ నీల్ సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ సినిమా కూడా వచ్చే ఏడాదిలోపు పూర్తి అవుతుంది. ఎన్టీఆర్ కనుక గ్రీన్ సిగ్నల్ ఇస్తే.. వచ్చే ఏడాదిలోనే ఈ సినిమా పట్టాలెక్కేస్తోంది. మరి ఎన్టీఆర్– త్రివిక్రమ్ కాంబో రిపీట్ అవుతుందో లేదో చూడాలి.



## రిలీజ్‌కురెడీ అయిన నిశ్శబ్ద

మనోజ్ కుమార్, ఆశిత రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా నిశ్శబ్ద చిత్రాన్ని శ్రీరిషి సాయి ప్రొడక్షన్ బ్యానర్‌పై శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రమణమూర్తి తంగెళ్లపల్లి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న నిశ్శబ్ద సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. మంగళవారం నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర టీజర్ ను హైదరాబాద్‌లో ఘనం గా రిలీజ్ చేశారు. అనంతరం చిత్రబృందం కేక్ కట్ చేసి నిర్మాత శ్రీనివాస్ బర్త్ డే సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో యువ హీరోలు కృష్ణ, సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ ‘నిశ్శబ్ద టీజర్ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా.సినిమా కూడా అంతే బాగుంటు–ంది. త్వరలోనే మా మూవీని థియేటర్స్ లోకి తీసుకొస్తాం. ఇంకా నాలుగైదు ఆసక్తికరమైన మూవీస్ మా ప్రొడక్షన్ నుంచి రాబోతున్నాయి. ప్రస్తుతం ఆ చిత్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి‘అని అన్నారు. డైరెక్టర్ రమణమూర్తి తంగెళ్లపల్లి (శపశశపషసషతా ఃశగ్గ‌÷శూశె) మాట్లాడుతూ ‘నిశ్శబ్ద చిత్రాన్ని హారర్‌గా థ్రిల్లర్ తెరకెక్కిస్తున్నాను. ఈ సినిమా చేసే క్రమంలో ప్రొడ్యూసర్ శ్రీనివాస్ ఎంతో సపోర్ట్ అందించారు. అందరి ఆదరణతో ’నిశ్శబ్ద’ సినిమా త్వరలోనే థి యేటర్స్‌లోకి వచ్చి మంచి విజయాన్ని సాధిస్తుందని ఆశిస్తున్నా‘అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ని ర్మాత ఎం. సంధ్యారాణి, హీరో మనోజ్ కుమార్, హీరోయిన్ ఆశితరెడ్డి, సూర్య, నాగలక్ష్మిపాల్గొన్నారు.

## న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'సయారా'



**యష్** రాజ్ ఫిలిమ్స్ బ్యానర్ మీద మోహిత్ సూరి తెరకెక్కిస్తున్న న్యూ ఏజ్ లవ్ స్టోరీ ’సయారా’.ఈ మూవీతో అహాన్ పాండే తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో అనీత్ పద్దా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవల రిలీజ్ చేసిన ’సయారా’ టీజర్, టైటిల్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. ఇదొక న్యూ ఏజ్ లవ్ స్టోరీ అని, నేటి ట్రెండ్‌కి, యూత్‌ని అద్దం పట్టేలా ఉందని టీజర్ చూస్తే అర్థం అవుతుంది. తాజాగా సయారా నుంచి రెండో పాటను రిలీజ్ చేశారు. ’బర్బాద్’ అంటూ సాగే ఈ పాటను యంగ్ సెన్సేషన్ జుబి న్ ఆలపించారు. ఈ పాటకు ది రిష్ సాహిత్యా న్ని అందించడమే కాకుండా బాణీని సమకూర్చారు. ఇక ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ కోసం జుబిన్‌ను ఎంచుకోవ డానికి ప్రత్యేక కారణం ఉందని దర్శకుడు మోహిత్ తెలిపారు. ఈ మేరకు మోహిత్ మాట్లాడుతూ.. ‘ప్రేమ పాట ల్ని పాడేందుకు ప్రతీ తరంలో ఓ గాయకుడు పుట్టు–కొస్తారు. ఈ తరానికి జుబిన్ అలాంటి ఓ గ్రేట్ సింగర్. సయారా ఆల్బమ్‌లో జుబిన్ ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ట్రాక్ పాడాలని నేను అనుకున్నాను. నేను బర్బాద్ ట్యూన్ విన్నప్పుడు జుబిన్ గాత్రం సరిగ్గా సరిపోతుందని భావించాను. ఆయన గొంతులో ఇలాంటి రొమాంటిక్ లవ్ సాంగ్స్ ఇంకా ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి. సయారా –టైటిల్ ట్రాక్‌కి మాకు లభించిన అద్భుతమైన స్పందన తర్వాత మళ్లీ ఇలా ’బర్బాద్’ను తీసుకు వస్తున్నాం. ఈ పాటకి కూడా ఆడియెన్స్ నుంచి మంచి స్పందన వస్తుందని ఆశిస్తున్నాము‘అని అన్నారు. ఈ మూవీని జూలై 18న భారీ ఎత్తున రిలీజ్ చేయబోతోన్నారు.



## ఉస్తాద్ రెగ్యులర్ షూటింగ్


ఇటీవలే 'హరిహర వీరమల్లు' చిత్రం డబ్బింగ్ పనులు ముగించారు పవన్ కల్యాణ్. ఇప్పుడు ఆయన 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రం సెట్స్‌లోకి అడుగుపెట్టారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ మంగళవారం హైదరాబాద్‌లోని అల్యూమినియం ఫ్యాక్టరీలో మొదలైంది. పవన్‌కల్యాణ్‌తో పాటు– ఇతర తారాగణంపై కీలక సన్నివేశాలను తెరకెక్కిస్తున్నారు. నెల రోజుల పాటు ఈ షెడ్యూల్ సాగనుంది. ఈ చిత్రంలో పవన్‌కు జోడీగా శ్రీలీల నటిస్తున్నారు. గతంలో పవన్‌కల్యాణ్‌తో 'గబ్బర్‌సింగ్' లాంటి బ్లాక్‌బస్టర్‌ను తెరకెక్కించిన హరీశ్ శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. సంగీతం: దేవి శ్రీ ప్రసాద్, సినిమాటోగ్రఫీ: అయనంక బోస్. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చాలాకాలంగా పెండింగ్‌లో ఉంది. పవన్ ఎంట్రీతో సెట్స్‌లో జోష్ నెలకొంది. పవన్ కళ్యాణ్‌తో పాటు– సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్‌లో పాల్గొంటోంది. నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. రామ్–, లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్‌లను కొరియోగ్రఫీ చేస్తున్నారు.



## లేడీ డాన్‌గా అనుష్క

కార్తీ హీరోగా లోకేష్ కనగరాజ్ దర్వకత్వంలో రాబోయే 'ఖైదీ 2' పట్టాలెక్కడానికి ఇంకొన్ని నెలలు సమయం పడుతుంది. ఖైదీ, విక్రమ్, లియో చిత్రాలకు ముడి పెడుతూ ఖైదీ 2 ఉంటుందట. దీనిలో భాగంగా సినిమాలో చాలా పాత్రలు అదనంగా ఉంటాయి. అయితే ఖైదీ 2 చిత్రంలో అందమైన లేడీ భామల్ని కూడా రంగంలోకి దించుతున్నట్లు– సమాచారం. దీనిలో భాగంగా స్వీటీ అనుష్క ఈ చిత్రంలో లేడీ డాన్ పాత్రలో కనిపించబోతుందని కోలీవుడ్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ సినిమాలో డోస్ పరిమితిని మించి ఉంటు–ంది. పాత్ర రగ్గడ్‌గా..రఫ్‌గా ఉంటుంది. ఆ విషయంలో లోకేష్ ఎక్కడా రాజీ పడడు. అందుకోసం అనుష్క అదనంగా కష్టపడాల్సి ఉంటు–ంది. లోకేష్ డెన్‌లోకి ప్రవేశిస్తే అనుష్క కెరీర్ కూడా కొత్త టర్నింగ్ తీసుకుంటుంది.

## లరెండు భాగాలుగా కార్తి చిత్రం!



కథానాయకుడు కార్తి వరుసగా సీక్వెల్ సినిమాలతో జోరు చూపించనున్నారు. ఆయన ఇప్పటికే ‘సర్దార్’కు సీక్వెల్‌గా ‘సర్దార్ 2’ను పూర్తి చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు తన ‘ఖైదీ’ చిత్రానికి కొనసాగింపుగా ‘ఖైదీ 2’ను పట్టాలెక్కించేందుకు సమాయత్తమవుతున్నారు. అయితే ఇప్పుడీ జాబితాలోకి కొత్తగా మరో సినిమా కూడా చేరనున్నట్లు తెలుస్తోంది. కార్తి 29వ చిత్రాన్ని తమిళ తెరకెక్కించనున్నట్లు ఇప్పటికే అధికారికంగా ప్రకటించారు. దీన్ని డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ ఏడాది చివర్లో సెట్స్‌పైకి వెళ్లనున్న ఈ సినిమా రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు రానుందని సమాచారం. ఇది వాస్తవ సంఘటనల ఆధారంగా అల్లుకున్న కథతో సముద్ర నేపథ్యంగా సాగే పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబు కానుంది. దీనికి ‘మార్షల్’ అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. కల్యాణీ ప్రియదర్శన్ కథానాయికగా కనిపించనుండగా.. వడివేలు కీలక పాత్ర పోషించనున్నారు. ఇది కార్తి కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ సినిమాగా నిర్మితం కానుంది.



## మత్తెక్కించేస్తున్న శాలిని పాండే

శాలిని పాండే తరవాత పెద్దగా సినిమాల్లో కనిపించలేదు. బాలీవుడ్‌లో మాత్రం అవకాశాలు దక్కించుకుంటోంది. ఈ మధ్య ఈ అమ్మడు తన ఎక్స్‌పోజింగ్‌తో కుర్రకారును మత్తెక్కిస్తోంది.తాజాగా శాలిని ఫోటోలు హాట్‌హాట్‌గా మారాయి.